## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 188 శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# లోడి సంఘీక సేవా సంస్థ సేవలు అభినందనీయం

**హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్.రవి**

**హనుమకొండ రన్ న్యూస్** హన్మకొండ :లోడి సంఘీక సేవా సంస్థ సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్.రవి అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు లోడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫాతిమా నగర్ లోని లోడి సంఘీక సేవా సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద మెగా ఎయిడ్స్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్ రవి దిర్ఘకాలిక వ్యాధి తో జీవిస్తున్న చిన్నారులకు పోషక ఆహార కిట్స్ పంపిణి చేశారు.అనంతరం లోడీ సంఘీక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నేటి బాలలే




రేపటి సమాజ ప్రగతికి చిహ్నాలు కనుక వారికి విద్య, వైద్యం మరియు నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్య సమాజాన్ని సాధించవచ్చు అని తెలియజేయడం జరిగింది. చిన్నారులకు నైతికంగా, అండగా ఉండడమే కాకుండా వారికి మనోధైర్యాన్ని ఇస్తూ పోషకాహార కిట్ లను అందిస్తున్న లోడి సంస్థ ను ఆయన అభినందించారు. ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో ప్రభుత్వ విభాగాలతో పాటు




స్వచ్ఛంద సంస్థల కృషిని ఆయన అభినందించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.అప్పయ్య మాట్లాడుతూ పిల్లలు అతిసాధారణంగా ఎదురుకునే రక్తహీనత, ఎత్తు కు తగ్గ బరువు వంటి సమస్య లను ఆదిగమించడానికి ఇటువంటి పోషకహార కిట్స్ ఎంతగానో ఉపయోగ పడతాయని తెలియజేసారు.

## బూర్గంపాడు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రేగా జన్మదిన వేడుకలు.



**బూర్గంపాడు ఏప్రిల్ 8 రన్ న్యూస్ ప్రతినిధి.** ఈరోజు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా దీ=ూ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పుట్టినరోజు సందర్బంగా, బూర్గంపహాడ్ మండల దీ=ూ పార్టీ అధ్యక్షులు గోపి రెడ్డి రమణ రెడ్డి ఆధ్వర్యంలో సారపాక లో సాయిబాబా ఆలయం లో రేగా కాంతారావు పుట్టిన రోజు సందర్భంగా పూజలు నిర్వహించి, 25కేజీ ల బియ్యం అన్నదానం కార్యక్రమం నికి విరాళం ఇచ్చారు, ఈ సందర్బంగాగోపి రెడ్డి రమణ రెడ్డి మాట్లాడుతు, మన ప్రియతమా నేత,రేగా కాంతారావు రానున్న రోజుల్లో, ఉన్నత పదవులు చేపట్టాలని,నిండు నూరేళ్ల,ఆయురారోగ్యాలతో, చల్లగా ఉండాలని ఆ సాయి బాబా ను కోరుకున్నాము అనిఅన్నారు, ఈ కార్యక్రమం లో1ొష్ట్ర వార్డ్ మెంబెర్ పాటి అశోక్ గారు, మండల యూవజన ఉప అధ్యక్షులు ఖాదర్, టౌన్ యూవజన అధ్యక్షులు భూక్యా కృష్ణ , బొబ్బిలి, దాసు, రంజిత్, శ్రీను తుదిపరులు పాల్గొన్నారు.

## కోనంపేటలో విషాదం టీచర్ ఆత్మహత్య



**రన్ న్యూస్ అన్నమయ్య జిల్లా ప్రతినిధి** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎలుగోటి రామకృష్ణ(55 సుమారు) తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామకృష్ణ మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తుండగా, గత కొద్ది రోజులుగా ఉద్యోగం మానేసి ఇంటి వద్దే వ్యవసాయ పనులు చూసుకుంటున్నాడు. ఉదయం పొలం వద్ద చెట్లకు నీళ్లు పెట్టి ఇంటికి వచ్చిన ఆయన, మధ్యాహ్నం ఇంట్లోనే ఉన్నాడు. అయితే, కొంతసేపటి తర్వాత ఆయన భార్య తలుపు తట్టగా స్పందన లేకపోవడంతో లోపలికి చూడగా రామకృష్ణ ఉరేసుకున్నట్లు గమనించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.మృతుడికి భార్యతో పాటు ఒక కుమారుడు ఉన్నాడు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# హనుమకొండ జిల్లాను వరంగల్ లో కలిపి వరంగల్ మహానగరాన్ని అభివృద్ధి చేయండి

**పౌర సంఘాల నాయకులు, మేధావుల నాయకుల డిమాండ్**

**హనుమకొండ రన్ న్యూస్** హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో విలీనం చేసి వరంగల్ మహా నగరాన్ని తెలంగాణలో రెండవ అతిపెద్ద నగరంగా అభివృద్ధి చేయాలని పౌర సంఘాల నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో కలిపి మహా నగరాన్ని అభివృద్ధి చేయాలి అనే అంశం పై జరిగిన సదస్సులో పౌర సంఘాలు నాయకులు, మేధావులు హాజరై మాట్లాడారు. మహానగర అభివృద్ధిని నిర్లక్ష్యం చేయకూడదని, తెలంగాణ రాష్ట్రం సాధిస్తే రాష్ట్ర రాజధానితో పాటు ఉమ్మడి జిల్లాల కేంద్రాలు అభివృద్ధి చోదక కేంద్రాలుగా ఎదుగుతాయని ఆశించిన రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశే మిగిలిందని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాదు నగరం అభివృద్ధిగానే కొనసాగుతున్నదని, అన్ని జిల్లాలతో కలిసి నాలుగు కోట్ల ప్రజల అభివృద్ధి కావాలని కోరారు. హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా ఎదుగుతున్న వరంగల్ నగరాన్ని గత పాలకులు ముక్కలు చేసి, నగరంలోని భూములను పార్కులను కబ్జా చేసి, జైలును కూలగొట్టి భూములను తాకట్టు పెట్టి నగరం అభివృద్ధిని విచ్ఛిన్నం చేశారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రెండు జిల్లాలను కలపడం లోను, వరంగల్ మహానగర అభివృద్ధిలోనూ తత్సారం చేస్తుందని వక్తలు విమర్శించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కొత్త జిల్లాలు తెలంగాణలోని మిగతా జిల్లాల కంటే వెనుకబడి ఉన్నాయని, హనుమకొండ జిల్లా దయనీయంగా 33 వ స్థానంలో ఉన్నదని ఫోరం ఫర్ బెటర్ వరంగల్ చైర్మన్ కొండూరు సుధాకర్ ప్రభుత్వ గణాంకాలతో వివరించారు. వరంగల్ మాజీ మేయర్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ టి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమ ఫలితంగా ఈ రెండు జిల్లాలను వరంగల్ జిల్లాగా ప్రకటించడానికి సిద్ధపడ్డ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను ఆక్షేపిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం



చేసిన ప్రకటన అడ్డు పుల్లగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఇతర జిల్లాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూనే 1400 సంవత్సరాల చారిత్రిక నేపథ్యం గల వరంగల్ నగర ప్రజల ఆకాంక్షను ఇంకెంతో కాలం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వరంగల్ ఈస్ట్ చుట్టూ ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, అభివృద్ధికి అవసరమైన జంక్షన్ లను నిర్మాణం చేసి మౌలిక వసతులతో పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. సిపిఎం నాయకులు చుక్కయ్య మాట్లాడుతూ వరంగల్ మహా నగర అభివృద్ధిని అడ్డుకున్నారని అనేక పోరాటాలకు పురిటిగడ్డ అయినా వరంగల్ నగర ప్రజల ఐక్యతను, రాజకీయ చైతన్యాన్ని ఓర్వలేకనే నగరాన్ని విభజించడం జరిగిందన్నారు. ప్రముఖ జర్నలిస్టు దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా మంత్రులు పార్లమెంటు సభ్యులు ఐక్యతతో ప్రభుత్వాన్ని ఒప్పించి నగర ఏకీకరణతో పాటు జిల్లా పునర్నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. సీపీఐ నాయకులు వెంకటరాజ్యం మాట్లాడుతూ కేవలం పాలకుల కాంట్రాక్టు, వ్యాపారాల కొరకే నగరాన్ని విభజించారని నగర ప్రజలు ఎన్నడూ కోరలేదన్నాడు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వడ్డె రవీందర్, టి శ్రీనివాస్, డాక్టర్ విజయలక్ష్మి, వి బాబురావు, న్యాయవాదులు చిల్లా రాజేంద్రప్రసాద్, జిలకర శ్రీనివాస్, సాయిని నరేందర్, వివిధ సంఘాల నాయకులు సోమ రామమూర్తి, సంఘానీ మల్లేశ్వర్, డా. వీరస్వామి, రాయపురపు సాంబయ్య, సోమిడి శ్రీనివాస్, రాజ్ మహమ్మద్, పటేల్ పటేల్, సింగారపు అరుణ, మాదిరెడ్డి మల్లారెడ్డి, దార బోయిన సతీష్, డాక్టర్ సుధాకర్, పల్లపు సమ్మయ్య, చందా మల్లయ్య, మండల కుమారస్వామి, ఏటిగడ్డ అరుణ, బక్కి యాదగిరి, మధార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో భద్రతా అవగాహన శక్తి టీం ప్రత్యేక కార్యక్రమం.



**కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణతో పాటు సైబర్, చైల్డ్ సేఫ్టీపై అవగాహన.**

**రన్ న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్,ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో శక్తి టీం ద్వారా విద్యార్థుల్లో భద్రతా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడం జరిగింది.ఈ క్రమంలో ఈ రోజు కోర్లగుంటలోని ప్రశాంత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు కరాటే మరియు సెల్ఫ్ డిఫెన్స్ పై ప్రాథమిక శిక్షణ అందించడంతో పాటు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ , నైతిక విలువలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు.అదేవిధంగా, ఇంటి చుట్టుపక్కల అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలు, మొబైల్ గేమ్స్‌కు అలవాటు పడడం వల్ల జరిగే ప్రభావాలు, తెలియని లింకులను క్లిక్ చేయడం వల్ల జరిగే సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.ఇంకా, చైల్డ్ అబ్యూస్, చైల్డ్ లేబర్ వంటి అంశాలపై విద్యార్థులకు వివరంగా తెలియజేసి, ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే చైల్డ్ లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 112 కు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ఆత్మరక్షణ పట్ల నమ్మకం పెంచే దిశగా శక్తి టీం కృషి చేస్తోందని అధికారులు తెలిపారు.

## ఏప్రిల్ 9 నుండి 23 వరకు పోషణ పక్వాడ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**


**మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహించబడుతున్న పోషణ పక్వాడ కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.**



**రన్ న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి** గురువారం కలెక్టరేట్లో 8వ పోషణ పక్వాడ సంబంధించిన పోస్టర్లు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ , ప్రైవేట్ మేటర్నిటీ ఆసుపత్రుల్లో కూడా పోషణ పక్వాడ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని మాతృశిశు ఆరోగ్య సేవలను సమగ్రంగా అందించాలన్నారు.రెండు సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధి దృష్ట్యా మొబైల్, టీవీ వంటి స్క్రీన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. అలాగే ప్రాసెస్డ్ ఫుడ్స్, రెడీ–టు–కుక్ మరియు రెడీ–టు–ఈట్ ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి, సహజ మరియు ఇంటి వంట ఆహారాన్ని ప్రోత్సహించాలన్నారు. ఇవి అధిక సోడియం, ఎమల్సిఫైయర్లు, స్టెబిలైజర్లు కలిగి ఉండటం వల్ల ఆరోగ్యానికి హానికరమని తెలిపారు.చిప్స్, కుర్కురే వంటి జంక్ ఫుడ్స్‌కు బదులుగా శెనగలు, పప్పులు, పల్లీలు, పాప్‌కార్న్, పండ్లు వంటి ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను వినియోగించాలని సూచించారు.కుటుంబంలో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆరోగ్యకరమైన స్నాక్స్ తయారీ, శిశు ఉపాహార (వీనింగ్ ఫుడ్) తయారీ పోటీలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో, స్థానికంగా లభించే పదార్థాలతో తండ్రుల కోసం బొమ్మల తయారీ పోటీలు నిర్వహించాలని సూచించారు. పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం బొమ్మలు మరియు కథా పుస్తకాల దానం కార్యక్రమాలను ప్రోత్సహించాలని, సమాజం చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.పోషణ పక్వాడ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలు, ప్రజాప్రతినిధులు, సమాజంలోని అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు

## స్మార్ట్ ఫోన్లతో అంగన్వాడీ సేవల్లో పారదర్శకత

**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది**




**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్స్ పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్ మరియు పరకాల దామెర ఆత్మకూరు,నడి కూడా మండలాల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో స్మార్ట్ ఫోన్ల వినియోగం ద్వారా ప్రజలకు పారదర్శకంగా అంగన్వాడి సేవలు అందుతాయని అన్నారు.పరకాల ప్రాజెక్ట్ పరిధిలో 165 మందికి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశామన్నారు.ఐసిడిఎస్ ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, 0–6 సంవత్సరాల పిల్లలకు,6 రకాల సేవలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గర్భిణీలు, బాలింతల చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడానికి మొబైల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుంది అన్నారు

## చలో అనుమకొండ బహుజన ఓరుగల్లు పోరుగర్జన సభ



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** ఏప్రిల్ 14న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పండుగ హనుమకొండ కే డి సి కాలేజీ గ్రౌండ్లో వేలాదిమంది బీఎస్పీ కార్యకర్తలు అంబేద్కర్ వాదులు కుల సంఘాలు ప్రజలు ప్రతి ఒక్కరూ సభకు హాజరై సభను విజయవంతం చేయవలసిందిగా వరంగల్ దేశాయిపేట 13వ డివిజన్ లో అంబేద్కర్ జయంతి ప్రచార పాంప్లెట్స్ పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జన్ను అనిల్ కుమార్ కార్యదర్శి జన్ను మనోహర్ పాల్గొన్నారు

# మార్కెట్లో రైతుల సరుకులన్నింటికీ జండా పాటను అమలు చేయాలి.

**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** మిర్చి క్వింటాకు 25వేల రూపాయల మద్ద తు ధర ప్రకటించాలి.ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్. ఎనుమాముల మార్కెట్ ను సందర్శించిన ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం. ఏనుమాముల,మార్కెట్లో రైతులు సరుకులను అమ్మే సందర్భంలో నిర్ణయించే జెండా పాటను సరుకులన్నింటికీ అమలు చేసి దోపిడిని నివారించాలని, మిర్చికి క్వింటాకు 25వేల రూపాయల కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఏనుమాముల మార్కెట్ ను సందర్శించి పంటల క్రయవిక్రయాలను, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడిషనల్ డైరెక్టర్ శ్రీ లక్ష్మణుడు, డి ఎం ఓ సురేఖ, మార్కెట్ కార్యదర్శి మల్లేశంలకు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే మార్కెట్లో సరైన ధర రాక తీవ్రంగా నష్టపోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతులు తీసుకువచ్చిన మిర్చి పంటకు జెండా పాట పేరుతో కేవలం కొద్ది మంది రైతుల సరుకులకే అమలు చేసి మెజారిటీ రైతాంగానికి జెండా పాట కంటే అధిక వ్యత్యాసంతో కొనుగోలు చేస్తూ రైతులకు తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి కొనుగోళ్లకు ఎలాంటి ప్రమాణాలు లేకపోవడంతో వ్యాపారులు ఖరీదుదారులు తమ ఇష్టానుసారంగా ధరలను నిర్ణయిస్తున్నారని అంతర్జాతీయ మార్కెట్లో మిర్చికి మంచి డిమాండ్ ఉన్నదని అదే సందర్భంలో గతంతో పోల్చితే పంట విస్తరణ దిగుబడి తగ్గిందని ఇలాంటి పరిస్థితుల్లో కుంటి సాకులతో రైతులు పండించిన మిర్చికి ధరను తగిన స్థాయిలో నిర్ణయించకపోవడం అన్యాయం అన్నారు. అందుకని కనీసం జెండా పాటనైనా కొద్దిపాటి వ్యత్యాసంతో రైతులందరికీ సరుకులకు అమలు చేసి న్యాయం చేయాలని, అలాగే మిర్చికి కనీస మద్దతు ధర కింటాకు 25 వేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతుల పంటలను తక్కువ ధరకు



కొనుగోలు చేసి నష్టపరిచి మోసం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఏఐసిటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ రైతు సంఘం నాయకులు మంద రవి కర్ర రాజిరెడ్డి ఐతం నాగేష్ మొగిలి శ్రీనివాస రావు పరిమళ గోవర్ధన్ రాజు సోమిడి రవి పేర బోయిన ఐలోని నరసయ్య ప్రభాకర్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## నద్దునూరి సమ్మయ్య సేవలు మరువలేనివి

సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్

సిపిఐ ఆధ్వర్యంలో సమ్మయ్య 20వ వర్ధంతి సభ



**కేసముద్రం రన్ న్యూస్** ప్రజా ఉద్యమాల్లో, సిపిఐ లో అమరజీవి కామ్రేడ్ నద్దునూరి సమ్మయ్య సేవలు మరువలేనివని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలోని స్థానిక కమ్యూనిటీ హాల్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ విద్యాకమిటీ ఛైర్మన్ అమరజీవి కామ్రేడ్ నద్దునూరి సమ్మయ్య 20వ వర్ధంతి సందర్భంగా సమ్మయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంద భాస్కర్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో చొప్పరి శేఖర్, ఎన్ ఎ స్టాలిన్, వెల్పుగొండ ఆనంద్, జన్ను కట్టయ్య, దండు కొమురయ్య, వెల్పుగోండ ఏలీయా పలువురు వ్యక్తులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ మాట్లాడుతూ సమ్మయ్య మరణానికి ముందు కేసముద్రం మండలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ ఈ ప్రాంతంలో భూస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడిన గొప్ప వ్యక్తి సమ్మయ్య అన్నారు. భూ పోరాటాలు, ప్రజా పోరాటాలలలో తన వంతు పాత్ర పోషించి తనకంటూ పేరు సంపాదించుకొని అనేక ఉద్యమాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి సమ్మయ్య అన్నారు. అదేవిధంగా అమీనాపురం ప్రాంతంలో సిపిఐ ఉద్యమ నిర్మాణంలో ప్రధాన పాత్ర నద్దునూరి సమ్మయ్య ది అని చెప్పక తప్పదని అన్నారు. సమ్మయ్య ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళులని అన్నారు. అదేవిధంగా ఈ సందర్భంగా గ్రామపెద్దలు వెల్పుగొండ ఆనంద్, జన్ను కట్టయ్య, దండు కొమురయ్య, వెల్పుగోండ ఏలీయా లు మాట్లాడుతూ అమీనాపురం ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ స్థలం అన్యాక్రాంతం కాకుండా పోరాటం చేసిన వ్యక్తి సమ్మయ్య అని, సమ్మయ్య పోరాటం నేటి సమాజానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్, సిపిఐ నాయకులు మంద భాస్కర్, కాసు సాయి, గ్రామ పెద్దలు వెల్పుగోండ ఆనంద్, జన్ను కట్టయ్య, దండు కొమురయ్య, దండు సురేందర్, అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్పుగోండ ఏలీయా, కట్కూరి ప్రేమ్ కుమార్, జన్ను శ్రీను, దండు బాబు, జన్ను చంటి, ముల్లి శివ, సమ్మయ్య భార్య నద్దునూరి వెంకటమ్మ, కుమారుడు నద్దునూరి సారంగం, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ లో జల జీవన్ మిషన్ మహోత్సవం



**రన్ న్యూస్ : వికారాబాద్:** దౌల్తాబాద్: మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివ సాయితేజ ఆధ్వర్యంలో జల జీవన్ మిషన్ మహోత్సవకార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏఈ, మాట్లాడుతూ తాగునీటి ప్రాముఖ్యత గురించి, నీటిని ఆదా చేయడం గురించి, నీటి సంరక్షణ ప్రాముఖ్యత, తాగునీటి మూలం, ప్రభుత్వం అందించిన శుద్ధి చేసిన తాగునీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. 2.7 కిలోమీటర్ల పైప్‌లైన్ వేసి,20 కిలోలీటర్ల ఓవర్ హెడ్ సేవా నిల్వ ట్యాంకు నిర్మించి,మొత్తం 175 గృహాలకు ట్యాప్ కనెక్షన్లు అందించామని అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈ రవికుమార్, డీఈఈ శశాంక్ మిశ్రా,గ్రిడ్ ఏఈ వినయ్,గ్రామ సర్పంచ్ అంజిలప్ప, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, కౌడీడ్ సర్పంచ్ రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన గూడూరు ఇన్చార్జ్ ఎంఈఓ.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 9.** గూడూరు మండలం అయోధ్య నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్చార్జ్ ఎంఈవో రవికుమార్ బుధవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఓ పని నిమిత్తం బాధితుడి నుంచి రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీ ఉమేష్ చంద్ర కల్యాణమండపం డెకరేషన్ కు టెండర్ల ఆహ్వానం


జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్.




**రన్ న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** పోలీస్ సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన కడప నగరంలోని శ్రీ ఉమేష్ చంద్ర కల్యాణ మండపం అలంకరణ (డెకరేషన్) పనులను 1 ఏప్రిల్, 2026 నుండి 31 మార్చి 2027 వరకు చేపట్టాలని నిర్ణయించినట్లు, పైన పేర్కొన్న కాలానికి అర్హులైన స్థానిక కాంట్రాక్టర్ ల నుండి ఒక అవగాహన ఒప్పందం క్రింద టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. అలంకరణ కాంట్రాక్టర్ల కొరకు ఈ టెండర్ 15.04.2026 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య కడప నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో బహిరంగ వేలం ద్వారా నిర్వహించబడుతుందని జిల్లా ఎస్.పీ తెలిపారు. ఆసక్తి గల కాంట్రాక్టర్లు ఈ నెల 15 న పైన పేర్కొన్న నిర్ణీత సమయంలో బహిరంగ వేలానికి హాజరు కావచ్చని ఎస్.పీ తెలిపారు. ఆలస్యంగా వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరు. ఇతర వివరాలకు కె.వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్.ఐ. కడప సెల్ నెంబర్ 9121100648 ను సంప్రదించవచ్చు.

# మహానంది క్షేత్రం టోల్గేట్ నిర్వాహకులు అక్రమ వసూళ్లు.

**రన్ న్యూస్ మహానంది /నంద్యాల జిల్లా ప్రతినిధి** మహానంది పుణ్యక్షేత్రం టోల్గేట్ నిర్వహణదారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు బుధవారం బయటపడింది. ఎంతో దూరం నుండి శ్రీ మహానందీశ్వర కామేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు పలు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు మహానంది క్షేత్రానికి వస్తుంటారు. అదే అదునుగా క్షేత్రంలోని టోల్గేట్ టెండర్ దారులు వాహనదారుల నుండిఅక్రమాలకుపాల్పడుతున్నట్లు తుఫాన్ వాహనానికి 80 రూపాయలు తీసుకోవాల్సిన టెండర్ దారులు 20 రూపాయలు అధికంగా వసూలు చేస్తూ మొత్తం 100 రూపాయలు తీసుకోవడంపై వాహనదారులు టెండర్ దారులపై మండిపడుతున్నారు. టోల్గేట్ ఆవరణలో బోర్డులో కూడా 80 రూపాయలే రాసి ఉన్నదని, ఇక్కడ మాత్రం 20 రూపాయలు అధికంగా వసూలు చేయడం ఏమిటని భక్తుల ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా దేవస్థాన అధికారులు స్పందించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న టోల్గేట్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడితే టెండర్ లైసెన్స్ ను రద్దు చేస్తాం.ఏఈఓ ఎర్రమల మధు. టోల్గేట్ అక్రమ వసూళ్లపై ఆలయ ఏఈఓ ను చరవాణి ద్వారా వివరణ కోరగా టోల్గేట్ చార్జెస్ గతంలో ఎలా ఉన్నాయో అలానే ఉన్నాయని, పెంచడం లాంటివి ఏమి






చేయలేదని ప్రస్తుతం అధికవసూలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## హెచ్ఐవిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ కలెక్టరేట్ నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హెచ్ఐవి అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

**హనుమకొండ రన్ న్యూస్** హనుమకొండ: హెచ్ఐవి గురించి ప్రజలలో అవగాహన ఉన్నప్పటికీ ఇంకా విస్తృతమైన అవగాహన పెంచడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో బాగంగా హెచ్ఐవి అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ హెచ్ఐవి గురించి ఇంకా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు ,స్వచ్ఛంద సంస్థలు ముందు వరుసలో ఉండి హెచ్ఐవి నియంత్రణకు కృషి చేస్తున్నారని, వారు నిత్యం ప్రజల్లో ఉంటారని ప్రజలతో ఉన్న సాన్నిహిత్యంతో అవగాహన ,నిర్ధారణ పరీక్షలు చికిత్స విధానం గురించి ప్రజలకు వివరించాలన్నారు. హెచ్ఐవి గురించి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల కృషిని కలెక్టర్ అభినందించారు. వైద్యరంగంలో ఇప్పటికే చాలా పురోగతి ఉందని హెచ్ఐవి విషయంలో కూడా గర్భిణీ నుండి పిల్లలకు




రాకుండా నివారించడానికి కూడా మంచి వైద్యం అందుబాటులో ఉందని, ట్రాన్స్ జెండర్లు, వలస కార్మికులు, ఇతర హై రిస్క్ గ్రూపులకు చెందిన వారికి ఈరోజు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితమైన జీవన విధానంతో హెచ్ఐవి నివారణ సాధ్యమని అన్నారు. హెచ్ఐవి బారీనపడిన వారి పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి అదాలత్ జంక్షన్ వరకు సాగింది. అదాలత్ కూడలి వద్ద మానవహారం నిర్వహించడం జరిగింది. పట్టణ ఆరోగ్య కేంద్రాలు పోచమ్మకుంట , లష్కర్ సింగారం,శాయంపేట ఏఎన్ఎంలు, ఆశాలు ఇతర సిబ్బంది, సెయింట్ ఆన్స్ , సెయింట్ జోసెఫ్, ఫాదర్ కొలంబో నర్సింగ్ విద్యార్థులు , మారి, లోడి,ఆర్ డి ఎం ఎం, వార్డ్ ట్రకర్స్, వార్డ్ మై గ్రాంట్స్, వన్ స్టాప్ సెంటర్, లింక్ వర్కర్స్ స్కీమ్, పాజిటివ్ నెట్వర్క్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు.

## పిఎన్జీ, సీఎన్జీ గ్యాస్ వినియోగంపై అవగాహన కల్పించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ రన్ న్యూస్** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాస్థాయి సిటి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ కమిటీ సమావేశం హనుమకొండ : పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్జి), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్జి) వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మేఘా పైప్ లైన్ న్యాచురల్ గ్యాస్ వారి ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టనున్న గ్యాస్ సరఫరాకు సంబంధించి పౌర సరఫరాలు, పోలీస్, పరిశ్రమలు, ఆర్ అండ్ బీ, విద్యుత్, పంచాయతీ, ఇతర శాఖలతో పాటు మేఘా గ్యాస్ ప్రతినిధులతో జిల్లా స్థాయి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) విస్తరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ లో భాగంగా గృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులకు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ)లను సరఫరా చేసేందుకు పైప్ లైన్ల ద్వారా చేపట్టే ప్రక్రియ గురించి మేఘా గ్యాస్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు. గ్యాస్ సరఫరాకు సంబంధించి వివిధ అంశాలపై కలెక్టర్ మేఘా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఎక్కడెక్కడ మేఘా పైప్డ్ నేచురల్ గ్యాస్



(పీఎన్జీ) గ్యాస్ సరఫరా అవుతుంది, జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని రిజిస్ట్రేషన్స్ అయ్యాయని, గ్యాస్ సబ్సిడీ గురించిన వివరాలను గ్యాస్ సంస్థ ప్రతినిధి అవినాష్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించి అనుమతుల కోసం నోడల్ అధికారిగా పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్ వ్యవరిస్తారని అన్నారు. ఈ గ్యాస్ వినియోగానికి దరఖాస్తు చేసే విధానాన్ని ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఎలా దరఖాస్తు చేయాలో సంబంధిత పోర్టల్ గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.

## కొడంగల్ ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్..



**రన్ న్యూస్ :వికారాబాద్:** కొడంగల్:నియోజకవర్గంలో ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వరాలయన్ని స్పెషల్ సెక్రటరీ శ్రీనివాస్ రాజు, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి,తో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులచే ఆశీర్వాదములు అందుకున్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ సెక్రటరీ సంయుక్తంగా సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఆలయ పునర్నిర్మాణ పనులు సంప్రదాయ నిర్మాణ శైలిని కాపాడుతూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గర్భగుడి, ముఖ మండపం,కళ్యాణ మండపం, కళ్యాణ కట్ట, అన్నదానం, ప్రసాదలయం, పార్కింగ్, ప్రాకారాల పునరుద్ధరణతో పాటు ఆలయ ప్రాంగణ అభివృద్ధి పనులు మ్యాప్ ద్వారా పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ వ్యవస్థ, తాగునీటి సదుపాయం, ప్రసాదం పంపిణీ కేంద్రాలు, పార్కింగ్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆదేశించారు. నిర్మాణ పనుల సమయంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. పనులను వేగవంతం చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి,ఆర్అండ్బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనపట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా బుధవారం కేఎంసి నుంచి ఎంజీఎం వరకు నిర్వహించిన




**వరంగల్ జిల్లా రన్ న్యూస్** కేఎంసి నుంచి ఎంజీఎం వరకు నిర్వహించిన ఎయిడ్స్ అవేర్నెస్ & ప్రెవేన్షన్ కాంపెయిన్ డే " ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. సత్యశారద జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఎంజీఎం కూడలి వద్ద నిర్వహించిన మానవహారంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ఎయిడ్స్ ( హెచ్ఐవి) పై సమాజంలో సరైన అవగాహన కల్పించడం అత్యంత కీలకమని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు అనే విషయాలపై ప్రజలు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎయిడ్స్‌పై అవగాహన, సురక్షిత జీవన విధానాలతోనే నివారణ సాధ్యమని సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించి వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వైవి గణేష్, సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, జిల్లా అధికారులు, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సూరి పెల్లి దేవుని తండా మంచం బాబా ఆగడాలను అరికట్టేది ఎవరు?

పలుమార్లు కేసులు పెట్టి జైలుకు పంపిన మారని మంచం బాబా ఆగడాలు.
మూఢనమ్మకాలతో కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న వైనం!..
జన విజ్ఞాన వేదిక మరియు పోలీసులు స్పందించి బాబా చేసే అకృత్యాల కు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అంటున్న ప్రజలు.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి ఏప్రిల్ 9.** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ పరిధిలోని జీడిగడ్డ తండా లో మంచం బాబాగా చలామణి అవుతూ మూఢనమ్మకాలతో దేవుని పేరు చెప్పి మంత్రాలు తంత్రాలు అంటూ కుటుంబాలకు కుటుంబాలను విడదీసి వారి వద్ద నుండి అందిన వరకు డబ్బులు దోచుకుంటున్న డనే నెపంతో పలుమార్లు పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపిన అతని ఆగడాలు ఆగకుండా ఇంకా మితిమీరి ప్రజలపై పడి దోచుకుంటున్నడు. ప్రస్తు తం ఈ బాబా ఆగడాలకు అడ్డుకట్ట వేసే వారే లేరా? అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మూఢనమ్మకాలపై అవగాహన కల్పించే జనవిజ్ఞాన వేదిక లాంటి స్వచ్ఛంద సంస్థలు ఈయొక్క బాబా ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఆకృత్యాలపై ప్రజలను చైతన్య పరచాలి స్థానిక పోలీసులు అతనిపై చర్య తీసుకోవాలి ఇప్పటికైనా ఈ బాబా ఆగడాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ బాబా తన కుమారుడు చనిపోయినప్పటినుండి అతని కుమారునిపై ఒక గుడి కట్టించి వేణుగోపాలస్వామి తనపై ఆవగించి జరిగేది జరగబోయేది చెప్తానంటూ ప్రచారం చేసుకుని ఒక చింత చెట్టు కింద మొదలైన తన ప్రస్తానం ఇప్పుడు కోట్లకు పడుగెత్తి గుడులు కట్టించి దేవుని పేరు చెప్పి పూజలు చేస్తూ మూఢనమ్మకాలతో తన వద్దకు వచ్చిన ప్రజలకు లేనిపోని సమస్యలు అంట గట్టి క్షుద్ర పూజలు చేస్తానంటూ సర్ప దోషం, యంత్రాలు కట్టుట ,వాస్తు దోషం ,ఆరోగ్య సమస్యలు ఉన్నాయంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ కొబ్బరికాయలు, నిమ్మకాయలు తో ,వనమూలికలతో నయం చేస్తానంటూ దోషాలు ఉన్నవారికి అమావాస్య, పౌర్ణమి ఆదివారం, గురువారం పూజలు చేయించుకోవాలని మీ ఇంటి వద్ద అయితే మీ ఇంటి వద్ద లేదంటే ఆశ్రమంలో కూడా పూజలు చేసుకోవచ్చని ప్రజలను నమ్మిస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తూ కోట్లాది రూపాయలు వారి వద్ద లాగుతున్నాడని ఈ పూజలు చేయకపోతే మీ ఇంట్లో ఎవరైనా ఒకరు మరణిస్తారని చెప్పడంతో ప్రజలు భయభ్రాంతులకు గురై తాను చెప్పినట్లు లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకుంటూ ఇల్లు గుల్లాలు చేసుకుంటున్నారు. భార్యాభర్తలు ఏమైనా సమస్య ఉంటే వారి వద్దకు వెళితే భార్య భర్తలతో విడివిడిగా మాట్లాడుతూ అక్రమ సంబంధాలు అంటగడుతూ వారం రోజులపాటు గుడిలో పూజ చేసుకోవాలంటే మహిళలను ఆశ్రమంలో ఉంచుకొని భర్తలను ఇంటికి పంపియడం మగవారిని అయితే లక్షలాది రూపాయలు ముట్ట చెప్పాలని చెప్పడంతో విధిలేక అప్పులు



చేసైనా సరే బాబాకు సమర్పించడం జరుగుతుందని ఇలా లక్షల రూపాయలు సంపాదించిన బాబా గత ప్రభుత్వంలో ఎంపీటీసీగా అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ తరఫున నిలబడి ఓడిపోవడం కూడా జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ గవర్నమెంట్ లోనైనా ఇతనిపై చర్య తీసుకుని ఇతని ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట రన్ న్యూస్** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు బొంత రాజశేఖర్-అనుష ల వివాహ విందు కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్ హాజరై నూతన వధూవరులు బొంత రాజశేఖర్ - అనుష లను సుఖ సంతోషాలతో నిండు నూరేండ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ శివరాత్రి స్వామి, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, ఖానాపూరం మండల నాయకులు ముద్దంగుల సంపత్ లు పాల్గొన్నారు.

## ఏ.బీ.ఎన్ చానల్‌లో రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపైజమ్మలమడుగు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.



**రన్ న్యూస్ జమ్మలమడుగు/కడప జిల్లా ప్రతినిధి** ఏ.బీ.ఎన్ ఆంధ్రజ్యోతి చానల్‌లో నిర్వాహకుడు రాధాకృష్ణ చేసిన అనుచిత, బాధ్యతారహిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వైఎస్సార్సీపీ మహిళా నాయకురాలు జమ్మలమడుగు పట్టణ పరిశీలకులు ఇందిరమ్మ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి వెళ్లి జమ్మలమడుగు పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు పోలీసులతో మాట్లాడుతూ, మీడియా సంస్థలు ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత అభిప్రాయాలను దురుద్దేశంతో ప్రచారం చేయడం ద్వారా సమాజంలో అపోహలు కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం అసహ్యకరమని, అలాంటి చర్యలను ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైఎస్సార్సీపీ మహిళా విభాగం తరఫున ఈ అంశాన్ని తీవ్రంగా తీసుకున్నామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ప్రజాస్వామ్యంలో మీడియా బాధ్యతను గుర్తుచేస్తూ, నిజాయితీతో, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.

## ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..

కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



కె.వేణుగౌడ్ రిపోర్టర్ హెచ్ఐవి ఎయిడ్స్ గురించి ప్రజలలో అవగాహన ఉన్నప్పటికీ ఇంకా విస్తృతమైన అవగాహన పెంచడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో బాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి జెండా ఊపి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ హెచ్ఐవి గురించి ఇంకా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు.ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు ,స్వచ్ఛంద సంస్థలు ముందు వరుసలో ఉండి హెచ్ఐవి నియంత్రణకు కృషి అవగాహన,నిర్ధారణ పరీక్షలు చికిత్స విధానం గురించి ప్రజలకు వివరించాలన్నారు. హెచ్ఐవి గురించి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల కృషిని కలెక్టర్ అభినందించారు. వైద్యరంగంలో ఇప్పటికే చాలా పురోగతి ఉందని హెచ్ఐవి విషయంలో కూడా గర్భిణీ నుండి జెండర్లు,వలస కార్మికులు, ఇతర హైరిస్క్ గ్రూపులకు చెందిన వారికి గురువారం ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితమైన జీవన విధానంతో హెచ్ఐవి నివారణ సాధ్యమన్నారు. హెచ్ఐవి బారీనపడిన వారి పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి అదాలత్ జంక్షన్ వరకు సాగింది. అదాలత్ కూడలి వద్ద మానవహారం నిర్వహించడం జరిగింది. పట్టణ ఆరోగ్య కేంద్రాలు పోచమ్మకుంట,లష్కర్ సింగారం,శాయంపేట ఏఎన్ఎంలు,ఆశాలు ఇతర సిబ్బంది, సెయింట్ ఆన్స్ , సెయింట్ జోసెఫ్,ఫాదర్ కొలంబో నర్సింగ్ విద్యార్థులు,మారి, లోడి,ఆర్ డి ఎం ఎం, వార్డ్ ట్రకర్స్, వార్డ్ మై గ్రాంట్స్, వన్ స్టాప్ సెంటర్, లింక్ వర్కర్స్ స్కీమ్, పాజిటివ్ నెట్వర్క్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య,అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు ,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్,డాక్టర్ రుబీనా,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, కమలాకర్, డెమో వి.అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్. శ్రీనివాస్ ,ఓ.చంద్రశేఖర్, మాధవ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఏ ఆర్ టి ,ఐ సి టి సి ,డి ఎస్ ఆర్ టి సి ఎస్ ఎస్ కె సిబ్బంది ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## కె.యు. పరిధిలోని పీజీ సెంటర్లలో పొలిటికల్ సైన్స్ కోర్సులు ప్రారంభించాలి.

కె.యు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య కు వినతిపత్రం.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 9.** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో కొనసాగుతున్న ఖమ్మం, మహబూబాబాద్, నిర్మల్, జనగామ, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, గోదావరిఖని పీజీ సెంటర్లలో పొలిటికల్ సైన్స్ కోర్సులు ప్రారంభించాలని కోరుతూ పొలిటికల్ సైన్స్ పరిశోధక విద్యార్థులు గురువారం కేయు రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య కు వినతిపత్రం అందించారు.నేటి సమాజం లో వస్తున్న మార్పులు, జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు, భారత రాజ్యాంగం ప్రాధాన్యత భావి భారత పౌరులకు సంక్షిప్తంగా అవగాహన కల్పించే కోర్సు రాజనీతి శాస్త్రం అని తెలిపారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత యూనివర్సిటీ అధికారులు స్పందించి,కె.యు.పరిధిలోని అన్ని పీజీ సెంటర్లలో పొలిటికల్ సైన్స్ కోర్సును ప్రారంభించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థులు డాక్టర్ తాళ్లపల్లి నరేష్, డాక్టర్ గుండేటి సుమన్, మాదాసి రమేష్, జి. సురేష్, కేతపాక ప్రసాద్,బి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికైన సయ్యద్ మునీరా




**రన్ న్యూస్ ప్రొద్దుటూర్/కడప జిల్లా ప్రతినిది** ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ కార్యాలయములో జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికైన సయ్యద్ మునీరా కి బార్ అసోసియేషన్ అధ్యకుడు మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అందరూ కలిసి అసోసియేషన్ కార్యాలయం లో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో నేను కూడా పాల్గొని మునీరా గారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## సర్కార్ బావి" నూతన సినిమా టీం షూటింగ్ ప్రారంభం




**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** సికింద్రాబాద్ నందు గణేష్ దేవాలయంలో సర్కార్ బాయి సినిమా ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రత్యేక సన్నివేశం ప్రారంభించిన అనంతరం నిర్మాత తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి, డైరెక్టర్ లారా హీరో శ్రీ రాం, హీరోయిన్ సాయి కీర్తనలు మాట్లాడారు సర్కార్ బాయి" సినీ డైరెక్టర్ "లారా" నిర్మాణంలో ప్రముఖ నిర్మాత తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి సారద్యం లో అచ్చమైన పల్లెటూరి కథా కథనంతో స్వచ్ఛమైన ప్రేమ కథతో తెలంగాణ పల్లెటూరి విలువలు,ఆట, పాట మాట లతో చక్కటి అద్భుతమైన, అందమైన సినిమా కథను తెరకెక్కిస్తున్నామని వారు తెలిపారు.తెలంగాణ పటిమను ప్రతిష్టను పెంచే విదంగా సినిమా నిర్మిస్తున్నామని నిర్మాత తుమ్ముల ప్రఫుల్ రాం రెడ్డి డైరెక్టర్ లారా తెలిపారుఅదేవిధంగా మూవీ ఆర్గనైజర్స్ సామజిక తెలంగాణ ఉద్యమకార్యకర్త పెండ్యాల సుమన్ మాట్లాడుతూ..పక్క పల్లెటూరు అదికూడా తెలంగాణ యాస, భాష, కళలను ప్రోత్సాహిస్తూ అధ్యంతం ఉత్కంఠ భరింతంగా వినోదత్మాకంగా సాగే సినిమా తీయడం పల్లెటూరు అనుబందాలను పెంచే మంచి సినిమాలను ప్రజలు ఆదరించాలని ఇటువంటి సినిమాలను ప్రభుత్వం ప్రోత్సాహించాలని సుమన్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లారా నిర్మాత ప్రఫుల్ రాం రెడ్డి ఫీలిం ఆర్గనైజర్స్ పెండ్యాల సుమన్ చారువాక మోహన్ బైరాగి కంచర్ల భద్రి,ప్రసాద్ హెచ్ఎంటి నటినటులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్మ్డ్ పోలీస్ అధికారులు, సిబ్బంది నివాస భవనాల నిర్మాణ పనుల పరిశీలన


రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.



**రామగుండం కమిషనరేట్ ఏప్రిల్ 9(రన్ న్యూస్)** రామగుండం పోలీస్ కమిషనరేట్ సాయుధ బలగాల అధికారుల, సిబ్బంది క్వార్టర్స్ నూతన భవనాల నిర్మాణ పనులు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో, రామగుండం పోలీస్ కమిషనర్ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు ,ఆర్ ఐ లు శేఖర్, రమేష్ ఉన్నారు.

## జి.ఎం.కాలనీ రోడ్ల సమస్యను పరిష్కరించండి :

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జ్ కమిషనర్‌కు వినతి
ప్రజా సమస్యలపై స్పందించాలని కోరిన ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ గుండ్ల రాకేష్



**రామగుండం కమిషనరేట్ ఏప్రిల్ 9 (రన్ న్యూస్)** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ జి.ఎం. కాలనీలో నెలకొన్న రోడ్ల దుస్థితిని తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జ్ కమిషనర్ కి (ఏంఎస్ఎఫ్) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుండ్ల రాకేష్ వినతిపత్రం సమర్పించారు. జి.ఎం. కాలనీలో రోడ్లు పూర్తిగా ధ్వంసమై, గుంతలు ఏర్పడటం వల్ల ప్రజలు పడుతున్న అవస్థలను ఇన్చార్జ్ కమిషనర్ కి వివరించడం జరిగినది. ఈ విషయంలో అధికార యంత్రాంగం వేగంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డుపై ఉన్న గుంతల కారణంగా ఆటోలు, ద్విచక్ర వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, సామాన్య ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సి.సి. రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని కోరారు.

## మాతృమూర్తి జ్ఞాపకార్థం మహిళలకు చీరల పంపిణీ.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 9.** మాతృప్రేమ వెలకట్టలేనిదని, తన తల్లి తొగరు విజయ- గోవర్ధన్ రెడ్డి ల జ్ఞాపకార్థం సామాజిక సేవ చేయడం సంతృప్తినిస్తుందని చెన్నారావుపేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్న రెడ్డి అన్నారు. తన మాతృమూర్తి జ్ఞాపకార్థం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆయన మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ, సమాజంలో మహిళలకు సముచిత గౌరవం లభించాలని, తన తల్లిపై ఉన్న గౌరవంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిరుపేద మహిళలకు అండగా నిలవడమే అసలైన సేవా గుణమని ఆయన పేర్కొన్నారు. తమ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చెన్నారెడ్డిని స్థానిక మహిళలు ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ పంపిణీ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలం మహిళా సమైక్య వెంకటలక్ష్మి కోశాధికారి గంగిడి కవిత స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల్లో అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ సాధ్యం..

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

కె.వేణుగౌడ్ రిపోర్టర్ ప్రజల్లో అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల అమలులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్‌పై అవగాహన,నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం భారీ అవగాహన ర్యాలీ వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల నుండి ఎంజీఎం ఆసుపత్రి కూడలి వరకు నిర్వహించిన రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా అధికారులు,వైద్య అధికారులు,ఆశాలు, సిబ్బంది,వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని,చేతిలో ప్లేకార్డులు చేతబూని "ఎయిడ్స్ నివారణ" నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ర్యాలీ అనంతరం ఎంజీఎం కూడలి వద్ద నిర్వహించిన మానవహారంలో పాల్గొన్న కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ, ఎయిడ్స్ పై సమాజంలో సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఎయిడ్స్ పై సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీని వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు,సంక్రమిత రక్త మార్పిడి, కలుషిత సూదులు/సిరంజీల వినియోగం ద్వారా ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సురక్షిత పద్ధతులను అనుసరించడం, అవసరమైనప్పుడు హెచ్ ఐ వి పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా పరీక్షలు, చికిత్స, కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, బాధితులు భయపడకుండా వాటిని వినియోగించుకోవాలని సూచించారు. వరంగల్ జిల్లాలో నర్సంపేట, వర్ధన్నపేట, ఎంజీఎం, సీకేఎం ప్రభుత్వ దవాఖానల్లో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ స్త్రీకి కూడా ఎయిడ్స్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తూ, తల్లి నుంచి బిడ్డకు వ్యాధి సంక్రమించకుండా నివారణ చర్యలు అయిన వెంటనే ఏఆర్టీ కేంద్రాల ద్వారా వారికి ఉచిత చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. హెచ్ ఐవి బాధితుల పట్ల వివక్ష చూపకుండా మానవతా దృక్పథంతో సహకరించడం సమాజ బాధ్యత అన్నారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు, గ్రామ పట్టణ స్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని,ఇటువంటి ర్యాలీలు సమాజంలో చైతన్యం తీసుకువస్తాయని కలెక్టర్ తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో,పట్టణాల్లో ఎయిడ్స్ నివారణపై అవగాహన




కల్పించేందుకు కళాజాతలు,ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని, వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని వరంగల్ డిఎం హెచ్ ఓ సాంబశివరావు కోరారు. ఈ సందర్భంగా వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్‌ను కలెక్టర్ ప్రారంభించి వైద్య పరీక్షలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వైద్య గణేష్, సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు,జిల్లా ఎంజీఎం సూపరింటెండెంట్ హరిశ్చంద్ర రెడ్డి, అధికారులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ఆధ్యాత్మికతతో అంతర్వేది వర్ధిల్లాలి
# పవిత్ర క్షేత్రంలో తాగునీటి సమస్య ఉండకూడదు.

రాజోలు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.17.33 కోట్లతో అంతర్వేదిలో నిర్మించిన మంచినీటి పథకం ప్రారంభం తీరనున్న 30 వేల మంది తీర ప్రాంత ప్రజల తాగునీటి కష్టాలు రూ. 5 కోట్లతో ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ 6 ఎంఎల్ టీ నిర్మాణానికి శంకుస్థాపన



**రన్ న్యూస్ రాజోలు /డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రతినిధి** 'ఏదైనా ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ చేపట్టాల్సింది కేవలం నిర్మాణాలు మాత్రమే కాదు, అక్కడ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి. మౌలిక వసతులు మెరుగుపరచి వారి జీవితాలకు భరోసా ఇవ్వాలి. భవిష్యత్తుపై నమ్మకం కలిగించాల'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అంతర్వేదిలాంటి పవిత్ర ప్రాంతంలో అభివృద్ధి, ఆధ్యాత్మికతతో కలిసి నడవాలని ఆకాంక్షించారు. ఈ పుణ్యభూమి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బలమైన సంకల్పంతో పని చేస్తుందని హామీ ఇచ్చారు. గురువారం రాజోలు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా రూ.17.33 కోట్లతో అంతర్వేదిలో నిర్మించిన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఒ.ఎన్.జి.సి. నిధులు రూ. 5 కోట్లతో 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రికింజరాపుఅచ్చెన్నాయుడు ,స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ , డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల , గ్రామీణ నీటిసరఫరా విభాగం ఈఎన్సీ గాయత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో ఈ రోజున మీ అందరి కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. జల్ జీవన్ మిషన్ నిధులతో అంతర్వేది దేవస్థానం, అంతర్వేదికర, పల్లెపాలెం, గొంది గ్రామ పంచాయతీల పరిధిలో 13 గ్రామాలకు చెందిన 30 వేల మంది ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ.17.33 కోట్లతో నిర్మించిన సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా పథకాన్ని మీ అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చాం. ఈ ప్రాజెక్టు 30 వేల మంది తీర ప్రాంత ప్రజల దాహార్తినితీరుస్తుంది. దీని కోసం 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువును అభివృద్ధి చేసి, దానికి అనుబంధంగా 3 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి సామర్థ్యం కలిగిన రాపిడ్ సాండ్ ఫిల్టర్ ప్లాంటు, వాటర్ ట్యాంక్ నిర్మించాం. ఈ ప్రాజెక్టుని అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకుని ఈ వేసవిలోపు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశాం. ఈ పథకం కోసం గన్నవరం కాలువ నుంచి పంపింగ్ ద్వారా నీటిని తీసుకువచ్చి చెరువులో స్టోరేజీ చేయనున్నాం.30 ఏళ్ల తాగునీటి కష్టాలకు చెక్ గతంలో 12 కిలోమీటర్ల దూరంలో అంతర్వేదిపాలెం రక్షిత తాగునీటి పథకం నుంచి ఈ ప్రాంతానికి తాగునీరు సరఫరా చేసేందుకు ఇబ్బందులు తలెత్తేవి. సుమారు 50 గ్రామాలు దాటి నీరు రావాల్సి ఉండడంతో ప్రజల అవసరాలకు సరిపడ తాగు నీరు అందేది కాదు. 30 ఏళ్లుగా తాగునీటి సమస్యతో ప్రజలుఇబ్బందులుపడుతున్నారు. గతంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిదర్శనానికివచ్చినసందర్భంలో ప్రజలు తమ తాగునీటి వెతలు చెప్పుకొంటూ వినతిపత్రం ఇచ్చారు. ఈ రోజు ప్రారంభించిన అంతర్వేది సీపీడబ్ల్యూఎస్ పథకం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. వేసవి నీటికష్టాలుపూర్తిగాతొలగిపోతాయి తీర ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతంలో భూగర్భజలాలు గృహ అవసరాలకువినియోగించుకునేందుకు కూడా పనికి వచ్చే పరిస్థితి లేదు. అంతర్వేది సమగ్ర రక్షిత తాగునీటి పథకం ద్వారా పూర్తి స్థాయిలో మీ అవసరాలకు తగిన విధంగా స్వచ్ఛ జలాలు సరఫరా చేసే ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందిస్తాం రూ.5 కోట్ల ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులతో గుడిమెల్లంక వద్ద ఏర్పాటు చేయనున్న 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ల ఏర్పాటు పనులు ప్రారంభించాం. ఈ పనులు పూర్తయితే గుడిమెల్లంక రక్షిత తాగునీటి పథకం సామర్థ్యం మెరుగుపడుతుంది. 29 గ్రామాల పరిధిలో సుమారు లక్షా 20 వేల మందికి పూర్తి స్థాయిలో తాగునీరు అందుతుంది. అలాగే పల్లెపండగ 2.0 కూడా ఇదే రాజోలు నియోజకవర్గం నుంచి ప్రారంభించాం. అదే రోజు శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధ్యయనం చేసి 35 రోజుల్లో రూ. 20.77 కోట్లతో డ్రెయిన్ ఆధునీకరణ పనులకు ముక్కోటి ఏకాదశి రోజున శ్రీకారం చుట్టాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోంది. ప్రతి గ్రామానికీ, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్తాం" అని చెప్పారు.

# ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టం

**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** వరంగల్ నగరంలోని శ్రీ గోవిందరాజుల స్వామివారి పుష్పయాగంతో ఆలయ స్థానాచార్యులు వరయోగుల వేణు మాధవ స్వామి, ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, ముఖ్య అర్చకులు జగన్నాథం వేణు స్వామి,వరయోగుల అరుణ్ స్వామి, కురుమాచలం హేమంత్ స్వామి, శ్రవణ్ స్వామి సారథ్యంలో పూజాది కార్యక్రమములు వైభవముగా నిర్వహించారు ,ఆలయ కార్యనిర్వహాధికారి అద్దంకి నాగేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ ఆధ్వర్యంలో శ్రీ తోరణాల పద్మజా శిష్య బృందం చే సంగీత కచేరి స్వామి వారి భక్తి గానామృతాలతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు, కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలలో ముందుండి నడిపించి నా ఆలయ ఈవో నాగేశ్వరరావు, ముదిరాజ్ రథసారదులు చింతాకుల సునీల్, ముదిరాజ్ రథసారదులు ,ఆలయ స్థానాచార్యులు, అర్చక బృందం, చైర్మన్ మరిపెల్లి సంజీవరావు, ధర్మకర్తలు, గోవిందాద్రి సేవాదళ్ బృందం, ఆలయ సిబ్బంది, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారి సిబ్బంది, కరెంటు ఏఈలు, వారి సిబ్బంది ,పారిశుద్ధ కార్మికులు, పుర ప్రముఖులు, ప్రజలు, మహిళా మణులు, దాతలు, యువకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, అనంతరం ఈ బ్రహ్మోత్సవాలలో సేవలు అందించిన ప్రతి ఒక్కరికి స్వామివారి శేష



వస్త్రంతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిష శ్రీనివాస్, గోపి, చందర్, గణేష్, మహేష్, సాగర్, వెంకట్, శ్యామ్, అరుణ్, శివ, శ్రీనివాస్, యాకయ్య వేణు నరహరి మధు సత్యం ధనలక్ష్మి, శ్రీదేవి వాణి అరుణ సుజాత మంజుల సునీత సరిత జ్యోతి స్వామి సుమలత కలమ్మ తదితరులు పాల్గొన్నారు

## పాత కక్షలతో న్యాయవాది దారుణ హత్య

: ఐదుగురు నిందితుల అరెస్ట్.

రాయచోటిలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్.



**రన్ న్యూస్ రాయచోటి/అన్నమయ్య జిల్లా ప్రతినిధి** గ్రామంలో ఆధిపత్య పోరు, పాత కక్షల నేపథ్యంలో పథకం ప్రకారం ఓ న్యాయవాదిని అతి దారుణంగా హత్య చేసిన ఉదంతంలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ వెల్లడించారు. గురువారం రాయచోటిలోని పాస్‌పోర్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కేసు వివరాలను మీడియాకు వివరించారు. హత్యకు దారితీసిన కారణాలు: కేవీ పల్లి మండలం పాత వడ్డేపల్లి గ్రామం కు చెందిన లాయర్ పూజారి యల్లయ్యకు, అదే గ్రామానికి చెందిన నిందితులకు మధ్య గత కొంతకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. యల్లయ్య తన హోదాను అడ్డుపెట్టుకుని తమను తక్కువ చేసి చూస్తున్నాడని, పాత కేసుల ప్రస్తావన తెస్తూ గ్రామస్థుల ముందు అవమానిస్తున్నాడని నిందితులు కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలో ఈనెల 6వ తేదీన యల్లయ్య ఇంటి ముందు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు విషయంలో జరిగిన ఘర్షణ హత్యకు తక్షణ కారణమైంది. ముందస్తు పథకం ప్రకారం దాడి: హత్య చేయాలనే ఉద్దేశంతో నిందితులంతా కడప–పీలేరు రహదారిలోని మఠంపల్లి క్రాస్ వద్ద సమావేశమై స్కెచ్ వేశారు. పథకం ప్రకారం యల్లయ్య ఇంటికి వెళ్లే దారికి అడ్డంగా ట్రాక్టర్లను నిలిపి దిగ్బంధనం చేశారు. రాత్రి 11 గంటల సమయంలో ఇంటిపై దాడి చేసి, అడ్డువచ్చిన యల్లయ్య తల్లిదండ్రులను బయటకు లాగి కొట్టారు. అనంతరం యల్లయ్యను పట్టుకుని, కదలకుండా చేతులు కాళ్లు నొక్కిపెట్టి పెద్ద బండరాళ్లతో తలపై బలంగా మోది ప్రాణాలు తీశారు. దాడిలో తీవ్రంగా గాయపడిన యల్లయ్య తల్లిదండ్రులు ప్రస్తుతం తిరుపతిలో చికిత్స పొందుతున్నారు. అరెస్ట్ వివరాలు – స్వాధీనం చేసుకున్న సొత్తు: ఎస్పీ ఆదేశాల మేరకు రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ పర్యవేక్షణలో, కలకడ సీఐ లక్ష్మన్న బృందం గురువారం (ఏప్రిల్ 9) ఉదయం గడి క్రాస్ బస్ స్టాప్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారు: కుంచెపుశ్రీనివాసులు(39), కుంచెపు మోహన్ బాబు (27), కుంచెపు పురుషోత్తం (28), పూజారి శంకరయ్య (26),బండి శివ (35)(మరో నిందితుడు కుంచెపునాగేశ్వర్ పరారీలో ఉన్నాడు) నిందితుల నుండి హత్యకుఉపయోగించిన రెండు బండరాళ్లు, 5 కట్టెలు, రెండు మోటార్ సైకిళ్లు, రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసు బృందానికిఅభినందనలు: కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకున్న రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, కలకడ సీఐ లక్ష్మన్న, కేవీ పల్లి ఎస్ఐ శివకుమార్, కలకడ ఎస్ఐ రామాంజనేయులు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లాలో వ్యక్తిగత కక్షలతో దాడులకు పాల్పడే వారికి స్థానం లేదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వై.పాలెం సర్కిల్‌లో క్రైమ్ రివ్యూ మీటింగ్ పెండింగ్ కేసులు, త్వరితగతిన పూర్తి చేయాలని సీఐ ఆదేశాలు



**రన్ న్యూస్ ప్రకాశం జిల్లా ప్రతినిధి** వై.పాలెం సర్కిల్‌లో సీఐ ఆధ్వర్యంలో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో పరిధిలోని ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పెండింగ్‌లో ఉన్న కేసులపురోగతిపై సమగ్రంగాసమీక్షచేపట్టారు. ప్రత్యేకంగా కేసులు, చీదీఔం అమలుపై దృష్టి సారిస్తూ, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని సీఐ అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు నాణ్యతనుపెంచి, సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్షలు పడేలా కృషి చేయాలని సూచించారు.అలాగే, నేర నియంత్రణలో అప్రమత్తంగా ఉండి, ప్రజల భద్రతను కాపాడే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. పెండింగ్ కేసులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి, శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయాలని స్పష్టం చేశారు.ప్రజలతో సాన్నిహిత్యం పెంపొందించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, సమర్థవంతమైన పోలీసింగ్ ద్వారా నేరాలను అరికట్టాలని సీఐ సూచించారు.ం

## రోడ్డు భద్రత కు పటిష్ట చర్యలు 12 స్పీడ్ స్టాపర్లు ఏర్పాటు.

ఆదోని పరిధిలో గ్రామాల వద్ద వేగ నియంత్రణకు చర్యలు




**రన్ న్యూస్ ఆదోని/కర్నూలు జిల్లా ప్రతినిధి** రోడ్డు భద్రత చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదోని రూరల్ సీఐ నల్లప్ప ఆధ్వర్యంలో, ఈస్వీ పోలీస్ స్టేషన్ ఎస్సై మహేష్ కుమార్ , సిబ్బంది కలిసి ఆదోనిఆలూరు సిరిగుప్ప రహదారులపై వాహనాల వేగ నియంత్రణ కోసం మొత్తం 12 స్పీడ్ స్టాపర్లు ఏర్పాటు చేశారు. ఈ స్టాపర్లు ధనపురం, నారాయణపురం, సంతకుళ్లూరు గ్రామాల రోడ్ల వద్ద ఏర్పాటు చేయబడినట్లు ఎస్ఐ మహేశ్ కుమార్ తెలిపారు.గ్రామాల సమీపంలో వాహనాల వేగం తగ్గి రోడ్డు ప్రమాదాలు నివారించబడతాయని పేర్కొన్నారు.ప్రజలు ట్రాఫిక్ తప్పనిసరిగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని పోలీసులు తెలిపారు.